క్లుప్తంగా

ఇందిరాగాంధీకి నివాళి



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

కూకట్‌పల్లి: భారత తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతిని మంగళవారం బాలాజీనగర్ డివిజన్‌లో నిర్వహించారు. జనతానగర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సునీల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ నాయకుడు రాహుల్‌సింగ్, యువజన కాంగ్రెస్ నాయకులు యస్వంత్, లక్ష్మణ్, తారక్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



మూసాపేట: మూసాపేట డివిజన్ జనతానగర్‌కు చెందిన ఒడిశా వాసి కె. శ్రీనివాస్ మంగళవారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల కోసం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోపాల్, ఇనుగంటి రాజు, రాము, పద్మ, శ్యామల, లలిత తదితరులు పాల్గొన్నారు.

హాలోవీన్ డే



కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని అక్షర అంతర్జాతీయ పాఠశాలలో హాలోవీన్ డేను మంగళవారం నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులు దెయ్యాల వేషధారణలో ఆకట్టుకున్నారు. పంట కోతల కాలం ముగింపు సందర్భంగా నిర్వహించే ఈ హాలోవీన్ వేడుక ప్రపంచమంతా పాకిందని హెచ్‌ఎం హైమావతి అన్నారు. దీనిని సాంహైన్ పండుగ అని కూడా అంటారన్నారు.

విద్యాకల్పన, ఏకాంత్‌గౌడ్ బీజేపీకి రాజీనామా



ఆల్విన్‌కాలనీ: కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులు సలహా మేరకు బీజేపీ పార్టీకి, పార్టీ సభ్యత్వానికి, పార్టీ పదవులకు వివేకానందనగర్ డివిజన్ మహిళా మోర్చా సెక్రటరీ విద్యాకల్పన, రాష్ట్ర ఓబీసీ నాయకుడు ఏకాంత్ గౌడ్, నియోజకవర్గ నాయకులు భాను యాదవ్, ఎస్సీ మోర్చా సెక్రటరీ నాయకులు అశోక్, జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు గణేష్‌గౌడ్, డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రమేష్, తదితరులు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

బాలానగర్: బాలనగర్‌లోని హెచ్‌ఏఎల్ కంపెనీ గేటు ముందు ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. శ్రీనివాసాచారి (60) బాలానగర్‌లో లాడ్జిలో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం 9.30 గంటలకు హెచ్‌ఏఎల్ గేటు ముందు నుంచి వాహనం మీద వస్తుండగా మెట్టపల్లి వినయ్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంతో వెనుక నుంచి ఢీకొట్టగా శ్రీనివాసాచారి తలకు తీవ్ర గాయమైంది. పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందతూ మంగళవారం సాయంత్రం మృతి చెందాడని తెలిపారు. మృతుడి బంధువు ఫిర్యాదు మేరకే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళులు

కూకట్‌పల్లి: ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు మంగళవారం స్వచ్ఛభారత్ అభియాన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు పాల్గొని సర్దార్ వల్లబ్‌భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతరం చెల్లాచెదురైన రాష్ట్రాలన్నింటిని ఒకేతాటిపైకి తీసుకురావడానికి సర్దార్ పటేల్ ఎంతగానే కృషి చేశారన్నారు. 2014లో పటేల్ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవంగా ప్రకటించారన్నారు.

◆ ప్రధాని మోదీ గుజరాత్ రాష్ట్రంలో 182 మీటర్ల ఎత్తైన పటేల్ విగ్రహాన్ని నెలకొల్పి అభిమానాన్ని చాటుకున్నారని అన్నారు. గత పదేళ్లుగా కూకట్‌పల్లిలో స్వచ్ఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకర్‌రావు, సుధా రవి, రవికుమార్, హరిబాబు, వినోద్ కుమార్ గౌడ్, కామేశ్వరరావు, సూరిబాబు, ప్రేమ్, శంకర్, రమేష్, నాయర్, వినోద్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాధవరం కాంతారావు

పటేల్ కృషి ఫలితమే హైదరాబాద్ సంస్థానం విలీనం...

మూసాపేట: ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్నామని మూసాపేట కార్పొరేటర్ మహేందర్ అన్నారు. మంగళవారం మూసాపేటలోని వార్డు కార్యాలయం వద్ద సర్దార్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... హైదరాబాద్, జనాగడ్ లాంటి సంస్థానాలు భారతదేశంలో విలీనం అవటానికి ముఖ్యకారకులు సర్దార్ పటేల్ అని గుర్తు చేశారు. ఆయన జాతీయ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమకుమార్, యాంజాల పద్మయ్య, పిట్ల మనోహర్, తూము శైలేష్, కిషోర్, శివరాజ్ యాదవ్, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ భవనంలో..

మూసాపేట: భరత్‌నగర్ కాలనీలోని సీనియర్ సిటిజన్ భవనంలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్‌రెడ్డి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు.



మూసాపేటలో.. నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మహేందర్, ప్రేమకుమార్



సర్దార్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీనియర్ సిటిజన్స్

సౌత్‌జోన్ బాస్కెట్ బాల్ పురుషుల జట్టు ఎంపిక

బాలానగర్: జేఎన్‌టీయూలో సౌత్‌జోన్ బాస్కెట్ బాల్ పురుషుల జట్టు ఎంపిక కార్యక్రమం మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా వైస్‌చాన్సలర్ ప్రొ. కట్టా నర్సింహారెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ. మంజూర్ హుస్సేన్, ప్రిన్సిపాల్ ప్రొ. విజయ్‌కుమార్‌రెడ్డి, సెంక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొ. డా. దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డా. ఎస్. అశోక్‌లు పాల్గొని క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు కేరళలో జరిగే సౌత్‌జోన్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో జేఎన్‌టీయూహెచ్ తరఫున పాల్గొంటారని పేర్కొన్నారు. మొత్తం వివిధ కళాశాలల నుంచి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా వైస్‌చాన్సలర్ మాట్లాడుతూ.. యూనివర్సిటీలో క్రీడాకారులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. జాతీయ స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు ఆ స్థాయిలోనే క్రీడా ప్రాంగణాలను తీర్చిదిద్దుతామని తెలిపారు. ఇది తెలియాలనే ఉద్దేశంతోనే నూతనంగా నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టులో క్రీడాకారుల సెలక్షన్స్ నిర్వహించామని పేర్కొన్నారు.



క్రీడాకారుల సెలక్షన్స్ సందర్భంగా బాస్కెట్ బాల్ ఆడుతున్న వీసీ నరసింహారెడ్డి

బీజేపీ స్టేట్ మీడియా మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జ్‌గా విజిత్ వర్మ

ఆల్విన్‌కాలనీ: బీజేపీ స్టేట్ మీడియా మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జ్‌గా విజిత్ వర్మను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మంగళవారం నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అవకాశం ఇచ్చిన కిషన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. బీజేపీలో కష్టపడి పనిచేసిన వారిని పార్టీ గుర్తిస్తుందన్నారు. భవిష్యత్‌లో మరింత కష్టపడి పనిచేస్తానన్నారు.

38 మందికి జరిమానా..

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు 37 మందికి జరిమానా, ఒకరికి ఒకరోజు జైలుశిక్ష విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆది, సోమవారాల్లో నిర్వహించిన డ్రంకన్‌డ్రైవ్‌లో 38 మంది పట్టుబడ్డారని, వారిని మంగళవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి 33 మందికి ఒక్కొక్కరికీ రూ.2 వేల జరిమాన, ముగ్గురికి రూ.5 వేలు, ఒకరికి రూ.3 వేలు, మరో వ్యక్తి కి రూ.4 వేలు జరిమానాతో పాటు ఒకరోజు జైలుశిక్ష విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

16 లీటర్ల మద్యం పట్టివేత

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్ పరిధిలోని లేబర్ క్యాంపులో మద్యం అమ్ముతున్న రఘురాం అనే వ్యక్తిని మంగళవారం సాయంత్రం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అతని వద్ద నుంచి 16 లీటర్ల మద్యాన్ని స్వాధీనం పరుచుకున్నాను.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అమీన్‌పూర్ పరిధిలో.. 9 లీటర్లు

పటాన్‌చెరు టౌన్: అక్రమంగా విక్రయించేందుకు తీసుకువచ్చిన తొమ్మిది లీటర్ల మద్యంను అమీన్‌పూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ ఈ.వి రమణ కథనం ప్రకారం..అమీన్‌పూర్ పరిధిలోని బంధం కొమ్ముకు చెందిన మల్లేష్ బెల్ట్‌షాప్ నిర్వహిస్తున్నాడనే విశ్వసనీయ సమాచారం రావడంతో మంగళవారం దాడులు నిర్వహించి మద్యంను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో మహిళ మృతి

పటాన్‌చెరు టౌన్: రోడ్డు దాటుతున్న మహిళను బుల్లెట్ బండి ఢీకొన్న ఘటనలో మృతి చెందిన సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఏఎస్‌ఐ సురేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామానికి చెందిన మహేశ్వరి (50) మంగళవారం ఇస్నాపూర్ చౌరస్తాలోని మీ సేవకు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా సంగారెడ్డి వైపు నుంచి వస్తున్న బుల్లెట్ వాహనం మహేశ్వరిని ఢీకొట్టింది.ఈ ఘటనలో మహేశ్వరి తీవ్రంగా గాయపడడంతో చికిత్స కోసం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారు. దీంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఓటు హక్కు.. మన హక్కు

● పోలీసుల ఫ్లాగ్ మార్చ్

హఫీజ్‌పేట్ : ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలంటూ చందానగర్‌లోని శాంతినగర్, ఇంద్రానగర్ బస్తీలలో మంగళవారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మియాపూర్ ఏసీపీ నర్సింహారావు మాట్లాడుతూ సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, మాదాపూర్ డీసీపీ సందీప్‌ల ఆదేశాల మేరకు ఫ్లాగ్ మార్చ్ చేపట్టామన్నారు. ఓటు విలువైందని, ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. పలు ప్రాంతాలలో అవగాహన కల్పించామన్నారు. ఈ మార్చ్‌లో చందానగర్ సీఐ పాలవెల్లి, డీఐ వెంకటేష్, ఎస్‌ఐలు, సీఐఎస్‌ఎఫ్, సీఆర్‌పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



ఇంద్రానగర్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు, సీఐఎస్‌ఎఫ్ జవాన్లు

కొండాపూర్ బెటాలియన్‌లో ఓపెన్ హౌస్

గచ్చిబౌలి: పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కొండాపూర్ బెటాలియన్‌లో ఓపెన్ హౌస్ ఏర్పాటు చేశారు. బుధవారం బెటాలియన్‌లో ఆయుధాలను ప్రదర్శనకు ఉంచారు. సంస్కృతి, శ్రీనిధి, కొలంబో స్కూల్ విద్యార్థులు ఓపెన్ హౌస్‌ను సందర్శించారు. ప్రజా రక్షణలో విధులు నిర్వహించే పోలీసుల వద్ద ఉండే వివిధ రకాల వెపన్స్ ఎలా పని చేస్తాయో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ కె.సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమాండెంట్లు నర్సింహస్వామి, దేవిదాస్ విక్రమ్ రాథోడ్, రెహమాన్, సత్యనారాయణ, నారాయణదాసు తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించాలి



జడ్‌సీకి వినతిపత్రాన్ని అందిస్తున్న నాయకులు

రాయదుర్గం: శాసనసభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజు దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలని శేరిలింగంపల్లి దివ్యాంగుల పట్టణ సమాఖ్య నాయకులు కోరారు. జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డిలను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద దివ్యాంగుల కోసం వీల్ చైర్లు, ర్యాంపులు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ సమాఖ్య అధ్యక్షుడు మేకల అశోక్‌కుమార్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఫకీర్‌షబ్బీర్ రషీద్ ,కుమార్ పాల్గొన్నారు.



అల్లాపూర్ డివిజన్‌లో జరిగిన బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబిహా బేగం, కార్యకర్తలు, నాయకులు, స్థానికులు

అఖండ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- అల్లాపూర్ డివిజన్‌లో బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సబిహా బేగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒకప్పుడు అల్లాపూర్ డివిజన్ సఫ్దార్ నగర్,రాజీవ్ గాంధీ నగర్‌లు ఏ విధంగా ఉన్నాయో.. ప్రస్తుతం ఏ విధంగా ఉన్నాయో ప్రజలు గమనించాలన్నారు. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి అనేక మౌలిక సదుపాయాలు కల్పించామని, ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాలు అల్లాపూర్ డివిజన్‌లో అత్యధిక మందికి అందజేశామన్నారు.

◆ అదే విధంగా గల్లీగల్లీకి సీసీ రోడ్లు, ఇండోర్ స్టేడియం, ట్రాఫిక్ సమస్య అరికట్టడానికి కైత్లాపూర్ ఫ్లై ఓవర్ నిర్మించామని తెలిపారు. వర్షం వస్తే అల్లాపూర్‌లో ప్రజలు ఇంతో ఇబ్బంది పడేవారని, నేడు నాలాలు అభివృద్ధి చేసి ఆ సమస్యను అరికట్టామని తెలిపారు. అదే విధంగా శివాజీనగర్‌లో రోడ్డు సమస్య ఉండేదని ఒక మహిళ తన దృష్టికి తీసుకురాగా స్వయంగా తానే రంగంలోకి దిగి ఆ పని పూర్తి చేశానని తెలిపారు.

◆ అంతేకాకుండా అన్ని ప్రాంతాల్లో శ్మశానవాటికలను అత్యాధునిక సదుపాయాలతో నిర్మించామన్నారు. 18వ సర్వే నెంబర్‌లో ల్యాండ్ సమస్యలను పరిష్కారం చేసి హిందూ, ముస్లిం వారికి పాఠశాలలు నిర్మించబోతున్నామన్నారు. అదే విధంగా వివేకానందనగర్‌లో కమిటీహాల్ నిర్మించి ప్రజలకు అందజేస్తామని హామీ ఇచ్చారు.

◆ బీజేపీ, కాంగ్రెస్ పార్టీ వారు అభివృద్ధి గురించి మాట్లాడకుండా కేవలం మాధవరం కృష్ణారావును ఓడించాలని అంటున్నారంటే చివరికి ఎంత దిగజారి ఉన్నారో అర్థం చేసుకోవాలన్నారు. దీనిని బట్టి వారికి అధికారం తప్ప ప్రజా సంక్షేమం అవసరం లేదని అన్నారు.

◆ అన్ని విధాలుగా అల్లాపూర్ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దామన్నారు. గతంలో ఇక్కడి ప్రజలు అఖండ మెజార్టీ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించారని వారికి పాదాభివందనాలు అన్నారు. ప్రస్తుతం జరగనున్న ఎన్నికలోల అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను అఖండ మెజార్టీతో విజయం చేకూర్చాలని కోరారు.

జంగ్ తెలంగాణ 2023

బీఆర్‌ఎస్‌లో చేరిన రెడ్డి కులస్తులు..

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకాలనీకి చెందిన రెడ్డి కుటుంబీకులు సుజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 మంది ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కేపీహెచ్‌బీ కాలనీలో తాము అనేక సంవత్సరాల నుంచి నివాసముంటున్నామన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావు పని తీరు నచ్చి రాబోయే ఎన్నికల్లో మాధవరం కృష్ణారావును గెలిపించుకోవడమే లక్ష్యంగా పార్టీలో చేరామన్నారు. పార్టీలో చేరిన వారిలో నెల్లూరు శ్రీనివాస్‌రెడ్డి, సుజిత్‌రెడ్డి, అల్లం జోజిరెడ్డి, రాయపురెడ్డి, రాజారెడ్డి, కార్తీక్‌రెడ్డి, జోసఫ్‌రెడ్డి, ఆరోగ్యరెడ్డి, లక్ష్మీరెడ్డి, సురేందర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృష్ణారావుకు మద్దతుగా ప్రచారం..

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దేవీనగర్ కాలనీ, కేరళ బస్తీ, గాయత్రినగర్ కాలనీల్లో స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ మంగళవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాసుదేవరావు, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కూకట్‌పల్లి నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన ఏనుగుల తిరుపతి



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న ఏనుగుల తిరుపతి

ఓల్డ్‌బోయినపల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్‌బోయినపల్లి డివిజన్ బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి, మేడ్చల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏనుగుల తిరుపతి మంత్రి కేటీఆర్ సమక్షంలో ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. తిరుపతితో పాటు మేడ్చల్ ఎస్సీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ గుండాల జగదీష్ బాబు, కిసాన్‌మోర్చా డివిజన్ అధ్యక్షుడు కె. రమేష్ అరుణ్, లోకేష్‌కుమార్, సతీష్, మనీష్, హర్షసింగ్, కిరణ్ బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరందరికి మంత్రి కేటీఆర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరేంద్రగౌడ్, మక్కాల్ నర్సింగ్‌రావు, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశా

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని శేషాద్రి కమ్యూనిటీహాల్‌లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

◆ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, యువత అంతా బీఆర్‌ఎస్ పార్టీ వైపే ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేయాలని, పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కష్టపడాలన్నారు. ఇతర పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సైతం బీఆర్‌ఎస్ పార్టీలోకి రావటం శుభ సూచకమన్నారు. ప్రతి ఒక్కరు బీఆర్‌ఎస్ పార్టీ పటిష్టతకి సైనికుడిగా పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణ నిర్మాణం కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.



బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఎమ్మెల్యే గాంధీకి మద్దతుగా కార్పొరేటర్ల ప్రచారం..

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్, వాంబే కాలనీ, తులసినగర్‌లలో మంగళవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరినీ పలుకరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కార్యకర్తలు సమష్టిగా పనిచేసి గాంధీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు దొడ్ల రామకృష్ణగౌడ్, డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు కాశీనాథ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, శివరాజ్‌గౌడ్, పాండుగౌడ్, వెంకట్ నాయక్, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

లేక్‌వ్యూ కాలనీలో...

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని లేక్‌వ్యూ కాలనీలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కుమారుడు పృథ్వీ, కుమార్తె ప్రణీతలతో హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్‌ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



లేక్‌వ్యూ కాలనీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

కాంగ్రెస్ వైపే కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు

నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేశ్

ఓల్డ్‌బోయినపల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని... ఈ ఎన్నికలో తన విజయం ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేశ్ అన్నారు. మంగళవారం సాయంత్రం టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేశారు. పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం హస్మత్ పేట్ పాయింట్ హోటల్ వద్ద పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్‌యాదవ్, నాయకులు సత్యం శ్రీరంగం, అశోక్, దేవయ్య, భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేశ్

సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ల సమావేశం

భాగ్యనగర్‌కాలనీ: శేరిలింగంపల్లి బీజేపీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ల సమావేశంలో కర్ణాటక మాజీ మంత్రి మునిరత్నం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వీరుయాదవ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మునిరత్నం మాట్లాడుతూ.. సోషల్ మీడియా ద్వారా బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. ప్రస్తుతం బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అబద్ధ ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలుపు దిశగా పరుగులు తీస్తున్న ఉద్దేశాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల్, కృష్ణ, శ్రీనివాసులు, రవి, పవన్‌కుమార్, రవికుమార్, సుషాంత్, అరవింద్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న మునిరత్నం తదితరులు